హైదరాబాద్ వార్త



# పెరుగుతున్న ఉష్ణోగ్రతలు.. వేడిమితో ప్రజలు ఉక్కిరి బిక్కిరి

## సుర్రుమంటున్న ఎండలు ❑ భానుడి ప్రతాపంతో ఆరోగ్యంపై ప్రభావం







హైదరాబాద్, మే 15 ప్రభాతవార్త : టెంపరేచర్ టాప్ లేపుతోంది. రెండు రోజులుగా ఎండలు మండిపోతుండటంతో నగరవాసులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. పగటి ఉష్ణోగ్రతలు నెమ్మదిగా పెరుగుతున్నాయి. తాజాగా గరిష్టంగా 42 డిగ్రీల సెల్సియస్ దాటింది. రానున్న రెండురోజుల్లో ఉష్ణోగ్రతలు పెరుగుతాయని వాతావరణశాఖ అంచనా వేస్తోంది. నిత్యం ఎండలో తిరిగేవారు కచ్చితంగా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. వీరికి ఎక్కువగా డీ హైడ్రేషన్ ముప్పు ఎక్కువ. పిల్లలు, వృద్ధులు, గర్భిణులు జాగ్రత్తగా ఉండాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు. వ్యాయామం, ఆహారపు అలవాట్లలో మార్పులు చేసుకోవాలన్నారు. వ్యాయామం ఉదయం ఆరు నుండి ఏడు గంటల మధ్య పూర్తి చేసుకోవాలి. బారెడు పొద్దెక్కిన తర్వాత వాకింగ్ వద్దు, బయట పనులు ఉదయం 9గంటల లోపు పూర్తి చేసుకోవాలి. మధ్యాహ్నం 3 గంట లోపు ఎండలో తిరగడం మంచిది కారు. పిల్లల్ని సాయంత్రం తర్వాతే ఆడుకోనివ్వాలి. ఉక్కపోతకు చెమట రూపంలో శరీరంలో నీరంతా బయటకు పోతున్నపుడు నీరసం వస్తుంది. అలసట, నిస్సత్తువ ఉంటుంది. మంచి ఆహారం, ఆరోగ్య పానీయాలతో నిస్సత్తువకు చెక్ పెట్టవచ్చునని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. సమతుల్య ఆహారం తీసుకోవాలని చెబుతున్నారు. మాంసాలు, ఉప్పు, కారం ఉండే కూరలు, వేపుళ్ళు ఎక్కువగా తీసుకోవద్దు. నీళ్ళ శాతం ఎక్కువగా ఉండే ఆకుకూరలు, కూరగాయలతో చేసుకునే పదార్థాలు తీసుకోవడం మేలు చేస్తాయి. ఉప్పు కలిసిన నిమ్మరసం, మజ్జిగ, ఓఆర్ఎస్ లాంటి ద్రావణాలు తీసుకుంటే నీరసం దరిచేరదు. కీరదోస, క్యారెట్, క్యాబేజి, ఉల్లి, టమాటా ముక్కలు, పెరుగుతో సలాడ్లు ఎక్కువగా తీసుకుంటే శరీరంలో నీటి శాతం తగ్గకుండా చూసుకోవచ్చు. లెమన్ రైస్, కొత్తమీర రైస్, పుదీనా రైస్, పాలక్ రైస్ చేసుకోవడం వల్ల శరీరానికి మంచి పోషకాలు అందుతాయి. అవసరమైతే ఉదయం సాయంత్రం చపాతీలు తీసుకోవచ్చు. మధ్యాహ్నం మాంసాహారం తినకపోవడం మంచిది. భోజనం తరువాత ఏదైనా ఒక ఫ్రూట్ తప్పనిసరిగా తీసుకోవాలి. మామిడి, కర్బూజ, ఫైనాఫిల్, బొప్పాయి లాంటివి తీసుకుంటే శరీర ఉష్ణోగ్రతలను సమతుల్యంగా ఉంచుతాయి. భోజనం చివర పెరుగు లేదంటే మజ్జిగ తీసుకుంటే శరీరానికి సోడియం, పొటాషియం అందుతుంది. నిస్సత్తువ దరిచేరదు. ఎండలో ఎక్కువ పనిచేసేవారు అన్నంతో పాటు ములక్కాయ, సొరకాయ, పొట్లకాయ, క్యారెట్, అనపకాయ ముక్కలు వేసి సాంబారు చేసుకోవాలి. నగరంలో ఎండల తీవ్రత పెరిగింది. పగటిపూట భానుడు భగ్గు మంటున్నారు. గరిష్ట ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరుగుతున్నాయి. వాతావరణం పొడిగా మారడంతో చాలా ప్రాంతాలలో 42 డిగ్రీలపైనే నమోదయ్యాయి. రాత్రి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఉక్కపోత మొదలైంది. రాగల మూడు రోజుల వరకు వాతావరణం పొడిగా ఉం టుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. పగటి ఉష్ణోగ్రతలు 40 నుంచి 43 డిగ్రీల మధ్య నమోదయేనయ అవకాశం ఉందని సూచించింది.

# కారుకేదీ కళ్లెం..!

## నగరంలో హారెత్తిస్తున్న కార్లు

- అతివేగం, మద్యం మత్తు కారణంగా ప్రమాదాలు
- సంస్థాగత లోపాలతోనూ నిత్యం ఎన్నో ఇబ్బందులు

హైదరాబాద్, మే 15 ప్రభాతవార్త : నగరంలో కార్లు హారెత్తిస్తున్నాయి. రాజధానిలో కార్లు జనాలను భయపెడుతున్నాయి. వరుస ప్రమాదాలతో వణికిస్తున్నాయి. పెరిగిన కార్ల సంఖ్య ప్రమాదాలనూ పెంచుతున్నాయి. పలువుర్ని మృత్యుముఖంలోకి నెడుతున్నాయి. నగరంలో వాహనాల వేగ పరిమితులకు సంబంధించి సిటీ పోలీసుల నోటిఫికేషన్ ఆధారంగా పరిశీలిస్తే ఆటోలు, ఆటో ట్రాలీలు తదితరాల గరిష్ట వేగం నిర్ధారించారు. జీహెచ్ఎంసి పరిధిలో కార్ల గరిష్ట వేగం గంటలకు 60 కి.మీగా నిర్ణయించారు. అలాగే డివైడర్లు ఉన్న రోడ్లపై కార్లకు 50కి.మీ, కాలనీలలో 30కిమీగా నిర్ణయించారు. అలాగే గూడ్స్, బస్సులు, ఆటోలు, మోటార్ సైకిళ్లకు గంటకు 50కి.మీగా నిర్ణయించారు. డివైడర్లు ఉన్న రోడ్లపై 40కి.మీ, కాలనీలలో 30 కి.మీగా స్పీడ్ లిమిట్ నిర్ణయించారు. ఇక ఔటర్‌రింగ్ రోడ్‌లో వాహనాల స్పీడ్‌కు అడ్డుఅదుపు లేకుండా పోతోంది. ఇటీవల జరుగుతున్న ప్రమాదాలకు అతివేగంతోపాటు మద్యం మత్తే కారణంగా ఉన్నాయి. గ్రేటర్ పరిధిలో తరచుగా ఏదో ఒక ప్రాంతంలో కారు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. అత్యధిక ప్రమాదాలు ఓవర్ స్పీడింగ్ వల్లేనని పోలీసులు చెబుతున్నారు. ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడంతో అనేక కారణాలు ఉంటున్నాయని పోలీసులు వివరిస్తున్నారు. ఏటా నగరంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో తేలికపాటి వాహనాలుగా పిలిచే కార్ల వాటా పది శాతానికి పైగా ఉంటోంది. ప్రధానంగా మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడంతో పాటు నిర్లక్ష్యంగా వాహనం నడపడం ద్వారా ప్రమాదాలకు కారణంగా మారుతోంది. వాటికితోడు నగరంలోని రహదారుల్లో ఉన్న ఇంజనీరింగ్ లోపాలు, డ్రైవర్ల నిద్రమత్తు సైతం ప్రమాద హేతువులుగా మారుతున్నాయి. సిటీలో వంపులులేకుండా ఉన్న రహదారుల్ని వేళ్లమీద లెక్కట్టొచ్చు.

**డ్రైవింగ్‌పై పూర్తి పట్టులేకపోవడంతో..** ఇటీవల కాలంలో నగరంలో కార్ల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ప్రజల జీవన ప్రమాణాలతో పాటు సెకండ్ హ్యాండ్ మార్కెట్ పెరగడం, ఫైనాన్సింగ్ విధానాలు ఇలా అనేక కారణాల నేపథ్యంలో కార్లు ఖరీదు చేస్తున్న వారు ఎక్కువగానే ఉంటున్నారు. వీరంతా ప్రాథమికంగా వివిధ డ్రైవింగ్ స్కూళ్లలోనో, పరిచయస్తుల వద్దో డ్రైవింగ్ నేర్చుకుంటున్నారు. ఆ సమయంలో వీరి దృష్టంతా స్టీరింగ్, క్లచ్, బ్రేక్‌లపైనే ఉంటోంది. ఈ మూడింటినీ నిర్వహించగలిగితే ఎక్కడైనా వాహనం నడుపవచ్చని భావిస్తున్నారు. అయితే హఠాత్‌పరిణామాలు, ఓవర్ టేకింగ్ తదితర సందర్భాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వీరికి పూర్తి స్థాయిలో పట్టు ఉండట్లేదు. దీంతో నామ్‌కే వాస్తేగా నేర్చుకుని రోడ్లపైకి వస్తున్న వాహనచోదకులు అనేక సందర్భాల్లో ప్రమాదాలకు లోనుకావడంతో పాటు కారకులుగానూ మారుతున్నారు. దీనికి తోడు డ్రైవింగ్ లైసెన్సుల జారీ విధానంలో ఉన్న లోపాలూ ఈ తరహా ప్రమాదాలకు కారణంగా మారుతున్నాయి.

- ఇక వీకెండ్స్‌లో డ్రంకన్ డ్రైవ్ తనిఖీలకు సరిపోను సిబ్బంది లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీన్నే మందుబాబులు తమకు అనుకూలంగా మార్చుకుని రెచ్చిపోతూ ప్రమాదాలకు కారణమవుతున్నారు.
- స్పీడ్ థ్రిల్స్..బట్ కిల్స్ అనే నానుడిని పోలీసులు, ఆర్టీఏ విభాగాలు నిత్యం ప్రచారం చేస్తూనే ఉంటాయి. అయినప్పటికీ హైఎండ్ వాహనాలపై వీలున్నంత వేగంగా దూసుకుపోవడం కొందరు వాహనచోదకులకు నిత్యకృత్యమైంది. రద్దీ రోడ్లలోనూ విచ్చలవిడి స్పీడ్‌తో, విన్యాసాలతో దూసుకుపోయే యువత ఎంతో ఉంటున్నారు. రాత్రి వేళల్లో, విశాలంగా, ఖాళీగా కనిపిసుతన్న రోడ్లపై వీరి విషయం ఇక చెప్పక్కల్లేదు.
- నగరంలోని రోడ్ల స్థితిగతులు, వాహనాల గరిష్ట వేగం తదితర అంశాలపైనే ఇక్కడ పరిగెత్తే వాహనాలు ఆధారపడి ఉంటాయి. అయితే సిటీలో సరాసరి వేగం గరిష్టంగా గంటకు 18 కి.మీగా ఉంటే ఇక్కడ అందుబాటులో ఉంటున్న దిగుమతి చేసుకుంటున్న వాహనాల గరిష్ట వేగం గంటకు 200 కిమీ కంటే ఎక్కువే ఉంటోంది. ఇదే అనేక సందర్భాల్లో ప్రమాదాలకు హేతువుగా మారింది. ఏటా జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో బాధితులుగా మారుతున్న వారిలో యువతే ఎక్కువగా ఉంటున్నారు. ప్రమాదాలకు లోనవుతున్న వాటిలో ద్విచక్రవాహనాల తర్వాతి స్థానం కార్లదే.

## శాంతి భద్రతల పరిరక్షణ కోసమే ఠాణాలు

### హోంమంత్రి మహమూద్ అలీ



హుమాయూన్‌నగర్ ఠాణాను ప్రారంభిస్తున్న మంత్రులు మహమూద్ అలీ. తలసాని

మెహిదీపట్నం, మే 15, ప్రభాతవార్త : శాంతి భద్రతల పరిరక్షణ కోసమే అన్ని హంగులతో కూడిన ఠాణాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అన్ని పోలీస్ స్టేషన్‌లకు నూతన వాహనాలను అందించడం జరిగిందని తెలిపారు. ఆసిస్‌నగర్ పోలీస్ డివిజన్ పరిధిలోని హుమాయూన్ నగర్ పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవానికి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ ప్రభాకర్‌రావు, రాష్ట్ర డీజీపి అంజనీకుమార్, నగర పోలీస్ కమిషనర్ సి.వి.ఆనంద్, నాంపల్లి ఎమ్మెల్యే జాఫర్ హుసేన్ మెరాజ్, కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్‌లతో కలిసి సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అన్ని హంగులు, నూతన టెక్నాలజీతో కూడిన పోలీస్ స్టేషన్‌లను ఏర్పాటు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత నేరాలు తగ్గాయని, పోలీస్ స్టేషన్‌లో స్నేహపూర్వత వాతావరణం ఏర్పడిందన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో అత్యధిక సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని పోలీసులను ఆదేశించారు. కార్యక్రమంలో పశ్చిమమండల డిసిపి జోయెల్ డెవిస్, ఆసిఫ్‌నగర్ పోలీస్ డివిజన్ ఏసీపీ శివమారుతీ, హుమాయున్‌నగర్ ఇన్‌స్పెక్టర్ నారాయణరెడ్డి, డిఐ.కోటేశ్వర్‌రావు సిబ్బంది పాల్గొన్నారు.

## ఐపిఎల్ బెట్టింగ్ సూత్రధారి అరెస్టు

### 32లక్షలు స్వాధీనం



నిందితుడు బాలశౌరి రెడ్డి

అల్వాల్, మే 15 ప్రభాతవార్త: ఐపిఎల్ బెట్టింగ్ సూత్రదారిని పోలీసులు వల పన్ని పట్టుకున్నారు, నిందితుడి నుంచి 32లక్షలు నగదును స్వాధీనం చేసుకున్నారు. సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. అల్వాల్ హిల్స్‌లో నివాసం ఉంటున్న బాలశౌరి రెడ్డి(32) గత కొంత కాలంగా ఐపిఎల్ బెట్టింగ్‌లకు పాల్పడుతున్నట్లు మేడ్చల్ ఎస్‌ఓటి పోలీసులకు సమాచారం అందింది. సోమవారం అతని ఇంటిపై పోలీసులు దాడి చేశారు. నిందితుడి వద్ద ఉన్న 15లక్షలు నగదు బ్యాంక్ ఖాతాలో ఉన్న మరో 15లక్షలను స్వాధీనం చేసుకుని అల్వాల్ పోలీసులకు అప్పగించారు. బెట్టింగ్ పాల్పడుతున్న ఇతరుల వివరాలు కోసం ఆరా తీస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 16 మందికి జైలుశిక్ష

చిక్కడపల్లి, మే 15 ప్రభాతవార్త: చిక్కడపల్లి ట్రాఫిక్ పోలీసుస్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 16 మందికి వ్యక్తులకు జైలుశిక్ష, జరిమానా విధిస్తూ నాంపల్లి 10ఎంఎం న్యాయస్థానం తీర్పునిచ్చింది. మరో 13 మందికి జరిమానా విధిస్తూ నాంపల్లి 10వ ఎంఎం కోర్టు న్యాయమూర్తి తుది తీర్పును వెలువరిచినట్లు స్థానిక ట్రాఫిక్ సిఐ ధరావత్ నానూనాయక్ పేర్కొన్నారు. మొత్తం 31 మందిని కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి జైలు శిక్ష, జరిమానా విధించారు. ఇందులో 9 మందికి రెండు రోజుల జైలు, ఒకరికి మూడు రోజుల జైలు, ఆరుగురికి 5 రోజుల జైలు శిక్ష విధించడం జరిగిందన్నారు.



ఫిర్యాదు దారులతో మాట్లాడుతున్న రెవెన్యూ అధికారి సూర్యలత

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా రెవెన్యూ అధికారి సూర్యలత

హైదరాబాద్, మే 15,ప్రభాతవార్త: ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి పరిష్కరించాల్సిందిగా హైదరాబాద్ జిల్లా రెవెన్యూ అధికారి సూర్యలత అధికారులను ఆదేశించారు .ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుంచి 21 ఫిర్యాదుల స్వీరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రజలు సమర్పించే దరఖాస్తులపై అధికారులు ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలని, ఎప్పుటి ఫిర్యాదులు అప్పుడే పరిష్కరిస్తే బాగుంటుందని సూచించారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లే వాటిని జాప్యం చేయకుండా తక్షణమే నివేదించి వాటిని సైతం పరిష్కరించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 20 కిలోల వెండి ఆభరణాలను సమర్పించిన భక్తులు



బోయిన్‌పల్లి శివసాయిరామ్ ఆలయంలో ఘనంగా వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న భక్తులు

కంటోన్మెంట్, మే 15 ప్రభాతవార్త: కంటోన్మెంట్ 1వ వార్డులో ప్రసిద్ధిగాంచిన శివససాయిరామ్ 18వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయంలోని సాయిబాబా విగ్రహానికి అల్లాడి శ్రీనివాస్ 12 కిలోలు, మంత్రి మల్లారెడ్డి సతీమణి కల్పనా రెడ్డి 8 కిలోల వెండిని బహుకరించారు. అదే విధంగా 80 మంది దాతల సహాయంతో సంహాసనం తోరణం తారు చేయించి స్వామి వారికి అప్పగించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డుమాజీ ఉపాధ్యక్షుడు జంపప్రతాప్, మంత్రి మల్లారెడ్డి సతీమణి కల్పనారెడ్డి ,ప్రముఖ వ్యాపార వేత్త అల్లాడి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. ఈ ససందర్భంగా దాతలను ఆలయ కమిటీ ప్రతినిధులు పూర్ణచందర్,అనితా, డాక్టర్ భాస్కర్‌బాబా, ఇందిరా నిర్మల శర్మలు ఘనంగా సత్కరించారు.

# పెరుగుతున్న చికెన్ ధరలు

### సరఫరా తగ్గడమే కారణమంటున్న వ్యాపారులు

### ప్రస్తుతం కిలోచికెన్ ధర రూ.250



హైదరాబాద్, మే 15,ప్రభాతవార్త: ప్రస్తుతం మార్కెట్‌లో పెరిగిన చికెన్ ధరలు చూస్తుంటే నాన్‌వెజ్ ప్రియులు హడలెత్తిపోతున్నారు. జంట నగరాల్లో చికెన్ కొరత తీవ్రంగా ఉంది. డిమాండ్‌కు సరఫరా లేకపోవడం వల్ల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నట్లు వ్యాపారులు చెబుతున్నారు. ఫాంల వద్ద బర్డ్స్(కోళ్లు) లేకపోవడంతో ధరలు పెంచేస్తున్నారు. వ్యాపారులపై పడుతున్న భారాన్ని తగ్గించుకునేందుకు వారు చికెన్ ధరలు పెంచేస్తున్నారు. సాధారణ రోజుల్లో జంటనగరాల్లో రోజుకు దాదాపు 600 నుంచి 750 టన్నులకు పైగా చికెన్ వినియోగం అవుతున్నట్లు వ్యాపారులు తెలుపుతున్నారు. ఇక ఆదివారం, పండుగ దినాల్లో ఇది మరింత ఎక్కువగా ఉంటుందని తెలుపుతున్నారు. కానీ ఇటీవల కొంతమేర కొరత ఏర్పడిందని చెబుతున్నారు. శివారు ప్రాంతాల్లో దాదాపు 80కోళ్లఫారాలు ఉన్నాయి. వీటి నుంచే ప్రతిరోజూ నగరంలోని చికెన్ సెంటర్లకు సరఫరా చేస్తున్నారు. పక్క రాష్ట్రాలనుంచి కొద్దిమొత్తంలో కోళ్లను దిగుమతి చేసుకుంటున్నట్లు వ్యాపారులు తెలుపుతున్నారు.

**సరఫరా తగ్గడంతో పెరిగిన ధరలు..** జంటనగరాల్లో దాదాపు 10వేలకు పైగా చికెన్ వ్యాపారులు ఉన్నారు. సాధారణ రోజుల్లో ఒక్కో వ్యాపారి రోజుకు 700నుంచి 1600కేజీల చికెన్ అమ్మకాలు చేస్తున్నారు. అయితే కోళ్ల సరఫరా తగ్గిపోవడంతో అమ్మకాలు కూడా తగ్గినట్లు ఎల్‌బినగర్‌లోని ఓల్‌సేల్ చికెన్ వ్యాపారి షరీఫ్ వెల్లడించారు. ఎండలు మండుతుండటం, వేడి గాలులు తీవ్రతతో ఫారాల్లోని కోళ్లు చనిపోయతున్నాయని అందుకే ఉత్పత్తులు తగ్గిపోతున్నాయని తెలుపుతున్నారు. గతనెలలో కిలో 150 పలికిన చికెన్ ధర కొద్దిరోజులుగా పెరుగుతూ నుంచి 200లనుంచి 220 వరకు పలికింది.కానీ ప్రస్తుతం ఒక్కసారిగా పెరిగి 250పలుకుతుంది.ఇక స్కిన్‌తో కలిపి అమ్మే చికెన్ కిలో 230 ఉండగా లైవ్‌బర్డ్ (కోడి) అయితే కిలో 170 నుంచి 180 రూపాయలు పలుకుతోంది. ఇలా ఒకపక్క హోటళ్లు, మరోపక్క రకరకాల ఫంక్షన్లకు అవసరమైన చికెన్‌ను కొనుగోలు చేస్తున్నారు. దీంతో సామాన్య ప్రజలు చికెన్ కొనుగోలు చేయాలంటే చాలాచోట్ల స్టాక్ లేకపోవడం ఉన్నచోట ధరలు పెంచి అమ్మడం చేస్తున్నారు. దీంతో మాంసం ప్రియులు కిలో కొనుగోలు చేసేవారు అరకిలోతో సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.

## వైభవోపేతంగా ఎన్టీఆర్-కృష్ణ-దాసరి జయంతి

రవీంద్రభారతి, మే 15 ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ, శృతిలయ ఆర్ట్స్ అకాడమీ, సీల్‌వెల్ కార్పొరేషన్, ఆర్.ఆర్.ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ఈ నెల 18 గురువారం మధ్యాహ్నం 1 నుండి రాత్రి 10గంటల వరకు నిర్విరామంగా విశ్వవిఖ్యాత నటులు ఎన్.టి.రామారావు, నటశేఖర హీరో కృష్ణ, దర్శకరత్న దాసరి నారాయణరావుల జయంతి వేడుకలు, సీల్‌వెల్ సుస్వరాలు-36 శీర్షికన నవరస గాయని, శృతిలయ వ్యవస్థాపక కార్యదర్శి ఆమని నేతృత్వంలో పలువురు వర్ధమాన గాయకులచే వీరు నటించిన, దర్శకత్వం వహించిన అద్భుత చలనచిత్రాల్లోని ఆణిముత్యాల్లాంటి పాటలతో ఎన్‌టిఆర్-కృష్ణ-దాసరి సినీగీతాంజలి ఆహుతులను వీనులవిందు చేస్తుందని సీల్‌వెల్ సీఈఓ బండారు సుబ్బారావు, శృతిలయ ఛైర్మన్ భీంరెడ్డి, ఆమనిలు మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేయనున్న మంత్రి నిరంజన్‌రెడ్డి విశిష్ట అతిథులు దామోదర్‌గుప్తా, సీనియర్ సంపాదకుడు డా. మహ్మద్‌రఫీ, కుసుమ భోగరాజు, టి.రామకృష్ణ, ఎం.శివకుమార్ చేతులమీదుగా ఎమ్మెల్సీ ఎస్.మధుసూదనాచారిని ఘనంగా సత్కరించి ఎన్టీఆర్ స్ఫూర్తి పురస్కారం, హీరో సుమన్‌కు కృష్ణ పురస్కారం, బొమ్మకు మురళికి దాసరి నారాయణరావు యువ పురస్కారం, ఎన్టీఆర్ సేవాపురస్కారాలను ఎలమంచిలి జగదీష్, తాటికొండ పట్టాభి, ఎన్టీఆర్ శ్రమశక్తి పురస్కారం సర్పంచ్ జి.శ్రీనివాస్‌గౌడ్‌లకు ప్రదానం చేయనున్నట్లు, అధిక సంఖ్యలో చలనచిత్ర, సినీసంగీత ప్రియులు, ఎన్టీఆర్, కృష్ణ, దాసరిల అభిమానులు, ఔత్సాహిక ప్రేక్షకులు విచ్చేసి ఆస్వాదించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సుబ్బారావు, భీంరెడ్డి, ఆమనిలు కోరారు.

# శివం రోడ్డులో ఏసీ బస్‌స్టాప్

### ఎమ్మెల్యే కాలేరు చొరవతో రూపుదిద్దుకున్న వైనం

హైదరాబాద్, మే 15 ప్రభాతవార్త : అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ చొరవతో శివం రోడ్డులో ఏసీ బస్‌స్టాప్ రూపుదిద్దుకుంది. బాగ్‌అంబర్‌పేట డివిజన్ పరిధిలోని శివం రోడ్డులో సోమవారం 36లక్షల వ్యయంతో నిర్మించిన ఏసీ బస్‌స్టాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ మాట్లాడుతూ నగరంలోని ఉన్నత వర్గాలు నివాసం ఉండే ప్రాంతాలలో మాత్రమే ఏసీ బస్టాప్‌లు నిర్మించారని, అన్ని వర్గాలు నివసించే అంబర్‌పేట లాంటి ప్రాంతంలో కూడా ఏసీ బస్టాప్‌ను నిర్మించాలని జిహెచ్ఎంసి, ఆర్టీసి అధికారులకు సూచించి ఇక్కడ ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. అందుకు అనువైన ప్రాంతంగా శివం రోడ్డును ఎంచుకొని అక్కడ ఏసీ బస్‌స్టాప్‌ను ఏర్పాటు చేస్తే ప్రయాణికులకు అనుకూలంగా ఉంటుందని అధికారులకు చెప్పడంతో వారు శివం రోడ్డులో దీన్ని ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ అలోచనల మేరకు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ ఆదేశాల ప్రకారం నగరంలోని పలు ప్రాంతాల్లో ప్రయాణికుల సౌకర్యం కోసం నూతనంగా నిర్మించామని చెప్పారు. ఇందులో భాగంగానే అంబర్‌పేట నియోజకవర్గంలో మొదట నల్లకుంట ఫీవర్ మాస్పిటల్ దగ్గర ఒక నూతన బస్టాప్‌ను ఏర్పాటు చేయడమైందని చెప్పారు. మరొకటి అంబర్‌పేట పోలీస్‌స్టేషన్ పక్కన కూడా బస్‌స్టాప్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అయితే ఈ రెండు బస్టాప్‌ల్లో సాధారణంగా ఉండడంతో నియోజకవర్గంలో ఒక ఏసీ బస్‌స్టాప్ ఏర్పాటు చేయాలని అధికారులపై వత్తిడి తెచ్చి నిర్మాణ వ్యయం 36లక్షల నిధుల మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఏడాది కాలంగా నిర్మాణ పనులు జరిగాయని..ఇటీవలనే ఈ పనులు పూర్తికావడంతో ఏసి బస్‌స్టాప్ ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఇక్కడ అన్ని వసతులు ఏర్పాటు చేయడమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి, జిహెచ్ఎంసి అధికారులతో పాటు,స్థానిక కార్పొరేటర్ బి.పద్మ, బిఆర్ఎస్ నాయకులు పి.గెల్వయ్య, శ్రీరాములు ముదిరాజ్, అఫ్రోజ్ పటేల్, కనివేట నర్సింగ్‌రావు, రమేష్ నాయక్, కె.మహేష్, బాల్‌రాజ్, శ్రీహరి, భారతిరెడ్డి, పద్మజ, నరహరి, మీసాల నర్సింగరావు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



శివం రోడ్డులో ఏసీ బస్‌స్టాప్ ప్రారంభిస్తున్న అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

## క్రైస్తవులకు ప్రభుత్వం అండ : ఎమ్మెల్యే ముఠాగోపాల్



ప్రసంగిస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి, మే 15 ప్రభాతవార్త: సిఎం కెసిఆర్ నాయకత్వంలో క్రైస్తవులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. సోమవారం చిక్కడపల్లిలో ముషీరాబాద్ మెయిన్ చర్చ్‌ల నిర్వాహకులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సమావేశంలో ఫాస్టర్స్ క్రిస్టియన్ సామాజిక వర్గం నుంచి ఎమ్మెల్సీగా తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్ పాస్టర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గొనె సాల్మన్‌రాజ్‌కు అవకాశం కల్పించాలని సమావేశంలో పాస్టర్లు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ముఠాగోపాల్ మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ అన్నివర్గాల సంక్షేమం, అభివృద్ధి దిశగా పథకాలను అమలు చేస్తుందని అన్నారు. గోనె సాల్మన్‌రాజ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ సెక్యులర్ పార్టీ అని, క్రైస్తవుల సంక్షేమాభివృద్ధికి చర్యలు తీసుకోవడం అభినందనీమని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకే క్రైస్తవుల పూర్తి మద్దతు ఉంటుందన్నారు. క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ ద్వారా ఇటీవలే 78 కార్లు ఇవ్వడం జరిగిందని, రాష్ట్రంలోని 83 నియోజకవర్గాల్లో పాస్టర్లు తనకు మద్దతు తెలపడం సంతోషంగా ఉందని, వారందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పాస్టర్లు జయ ప్రకాశ్, డాక్టర్ జాయ్ చెరియన్, అనూప్‌కుమార్, మర్రిదాస్, డేవిడ్ విజయ రాజ్, పమ్మి డేనియల్, డేవిడ్ రాజ్, హేమలత, రేణుక, షాలిని పాల్గొన్నారు.

## ప్రతిగ్రామంలో క్రీడా ప్రాంగణాల నిర్మాణం

### సిఎం కప్ ప్రారంభోత్సవంలో శాట్స్ ఛైర్మన్ అంజనేయగౌడ్



సిఎంకప్ పోటీలను ప్రారంభిస్తున్న ఛైర్మన్ ఆంజనేయగౌడ్

హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త: రాష్ట్రంలోని గ్రామాలన్నింటా క్రీడా ప్రాంగణాల నిర్మాణం చేపడుతున్నామని యువతే ఆయా ప్రాంగణాల కేర్‌టేకర్లుగా మారి గుడి, బడిలాగే గ్రౌండ్‌ను గౌరవించాలని తెలంగాణ రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ ఛైర్మన్ డాక్టర్ ఆంజనేయగౌడ్ అన్నారు. సోమవారం అబ్దుల్లాపూర్‌మెట్ మండలం బాటసింగారంలో సిఎం కప్ 2023 క్రీడాపోటీల ప్రారంభోత్సవానికి శాట్స్ ఛైర్మన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మండల ప్రజాప్రతినిధులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి వాలీబాల్ అడి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆంజనేయగౌడ్ యువతరానికి దారిదీపమైన సిఎం కెసిఆర్, అన్నిరంగాలను యువత భవితకు కేంద్రంగా మలిచారన్నారు. రాష్ట్రంలోని 17వేల క్రీడా ప్రాంగణాల నిర్మాణం చేసి క్రీడా రంగానికి బంగారు బాటలేసారన్నారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులకు భారీ నగదు, విలువైన ఇళ్లు స్థలాలను ముఖ్యమంత్రి అందించారని వివరించారు. క్రీడాకారుల్లో ఉద్యోగాల్లో రెండుశాతం, ప్రొఫెషనల్ కోర్సుల్లో 0.5శాతం రిజర్వేషన్లను తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. 1.5లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీతో పాటు మరోలక్ష ఉద్యోగాల భర్తీ ప్రక్రియ సాగుతుందని వివరించారు. ఈకార్యక్రమంలో మండల ఎంపిపి, ఎంపిడిఓ పాల్గొన్నారు.

## సంస్కృత యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని
# సిఎం ప్రకటనతో ఒయులో సంబురాలు



ఓ.యూ ఆర్ట్స్‌కాలేజ్ ఎదుట సీఎం కేసీఆర్ చిప్రపటానికి పాలాభిషేకం చేస్తున్న సాంస్కృతిక విభాగం ప్రతినిధులు

తార్నాక, మే 15 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో సంస్కృత విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించిన సందర్భంగా సోమవారం ఒ.యూలో సంస్కృత అకాడమీ, సంస్కృతిక ఉపన్యాసక సంఘం ఆద్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి మహాక్షరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జై కేసీఆర్ అంటూ అధ్యాపకులు, రిసర్చ్‌స్కాలర్ నినాదాలు చేశారు. అనంతరం సంస్కృత లెక్చరర్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్, అధ్యాపకులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఏన్నో సంవత్సరాల నుంచి విశ్వవి ద్యాలయం ఏర్పాటుకు తాము కృషి చేశాయని ప్రభుత్వానికి ఎన్నో వినతులు, విజ్ఞప్తులను చేసిన క్రమంలో సీఎం కేసీఆర్ స్పందించి సంస్కృత యూనివర్సిటీని ఏర్పాటు చేస్తామని హామినివ్వడం తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఎంతో మంది హర్షం వ్యక్త చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో రిసర్చ్ స్కాలర్ కట్టశేఖర్, జంగం అవినాష్, రిసర్చ స్కాలర్ మహేష్, అభిలాష్, సుబ్బారాయుడు, నటరాజ్ పాల్గొన్నారు.

## వృద్ధులైన మాతృమూర్తుల బాధ్యత పిల్లలదే



మాతృమూర్తులతో మహాలక్ష్మీ, కిరణ్మయి

హైదరాబాద్, మే 15 ప్రభాతవార్త: అంతర్జాతీయ మదర్స్ డేని పురస్కరించుకుని హిమాయత్‌నగర్ డివిజన్ కార్పోరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్, మిసెస్ ఇండియా-2023 రన్నర్ కిరణ్మయి తదితరులు సోమవారం జైన్ సేవాశ్రామాన్ని సందర్శించారు. ఈ అశ్రమంలో మాతృమూర్తులను కలిసి మదర్స్ డే శుభాకాంక్షలు తెలిపి కొంతసేపు వారితో గడిపారు. ఈ సందర్భంగా వారు మదర్స్ ఆఫ్ హైదరాబాద్ సంఘాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ మాతృమూర్తులకు ఎంత సేవ చేసినా రుణం తీర్చుకోలేమని, వృద్ధాప్యంలో ఉన్న వారిని ప్రేమగా చూసుకోవాల్సిన బాధ్యత పిల్లలపైన ఉంటుందన్నారు. మదర్స్ ఆఫ్ హైదరాబాద్ సంఘం హైదరాబాద్‌లోని తల్లులకు విలువైన వనరుగా ఉంటూ స్ఫూర్తిదాయకంగా పనిచేస్తుందన్నారు. సమాజానికి తల్లుల సహకారాన్ని అందించడానికి, వారి స్థితిగతులను, ప్రేమ కథలను పంచుకోవడానికి, ఇతర తల్లులతో అనుభవాలను పంచుకోవడానికి, సలహాలు, సూచనలు పోందడానికి, అందించడానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

## అన్ని పార్టీలు వడ్డెరలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలి
### ఎమ్మెల్సీ చంద్రగిరి యేసురత్నం



ఎమ్మెల్సీ యేసురత్నంకు సన్మానం

రవీంద్రభారతి, మే 15 ప్రభాతవార్త : ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఆర్థికం, రాజకీయంగా, సంచారజాతులుగా అన్నిరంగాల్లో వెనుకబడిన వడ్డెర్లకు అన్ని పార్టీలు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించి అభ్యున్నతికి తోడ్పడాలని ఏపి శాసనమండలి సభ్యుడు, పూర్వ డిఐజి చంద్రగిరి యేసురత్నం కోరారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో లక్షల్లో ఉన్న ఈ సామాజిక వర్గానికి ఉన్నత పదవులు, చట్టసభల్లో జనాభా దామాషా ప్రకారం అవకాశాలు కల్పించకపోవడం వల్ల తమ సమస్యలు, గోడు వినిపించుకొనే అవకాశం లేక సతమతమవుతున్నారని, వడ్డెర్లను ఓటు బ్యాంకుగా వాడుకోవడం తప్పించి తగిన ప్రాధాన్యత కల్పించడం లేదని ఆవేదవ వ్యక్తపరిచారు. సోమవారం రవీంద్రభారతి ప్రధాన మందిరంలో సల్లంగుల కృష్ణయ్య సభాధ్యక్షతన వడ్డి, వడ్డెర, వడియరాజుల ఆధ్వర్యంలో చంద్రగిరి యేసురత్నంకు అభినందన, ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో వడ్డెర నాయకులు దండుగల రాజ్యలక్ష్మి, యువిఎస్. రాజు, నారాయణస్వామి, వెంకటేష్, డా. రవికుమార్, అంజన్‌బాబు, సమ్మయ్య, సురేష్‌బాబు ప్రముఖులు ఆయన్ను శాలువా, గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ యేసురత్నం మాట్లాడుతూ వడ్డెర కులస్తులు తమ కులవృత్తితోపాటు పిల్లలను తప్పకుండా విద్యావంతుల్ని చేయాలని, అప్పుడే ఆర్థికంగా స్వావలంబన, రాజ్యాధికారంతో రాజకీయంగా అభివృద్ధి చెందుతారని స్పష్టం చేశారు. రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు ప్రభుత్వ నామినేటెడ్ పదవుల్చి రాజకీయంగా ప్రోత్సాహమివ్వాలని కోరారు. తాను సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో 37ఏళ్లపాటు పోలీసు శాఖలో వివిధ హోదాల్లో పనిచేశానని, తనకు ఏపిలో జగన్‌మోహన్‌రెడ్డి తొలుత ఎమ్మెల్యేగా అవకాశమివ్వగా స్వల్ప ఓట్లతేడాతో ఓడిపోయినట్లు, పలుమార్లు గుంటూరు మిర్చి మార్కెట్‌యార్డుకు ఛైర్మన్‌గా పనిచేశానని వివరించారు. 2024 ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు వడ్డెర కులస్తులకు ఎమ్మెల్యే, ఎంపి టిక్కెట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. తన కులబాంధవులు జరిపిన ఆత్మీయ సన్మానానికి కృతజ్ఞతలు తెలుపుతూ వడ్డెరల సర్వతోముఖాభివృద్ధికి తనవంతు కృషి అహర్నిశలు చేస్తానని భరోసానిచ్చారు.

## ఘట్‌కేసర్‌లో ఘనంగా హనుమాన్ శోభాయాత్ర

ఘట్‌కేసర్, మే 15, ప్రభాతవార్త: ఘట్‌కేసర్‌లో ఆదివారం రాత్రి హనుమాన్ శోభాయాత్ర ఘనంగా జరిగింది. హనుమజ్జయంతిని పురస్కరించుకొని స్థానిక భజరంగ్‌దళ్‌సేవా సంస్థ వ్యవస్థాపకులు పసులాది చంద్రశేఖర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో యాత్ర అంగరంగ వైభవంగా నిర్వహించారు. శివారెడ్డిగూడలోని దండ్లగడ్డ శ్రీపసన్నాంజనేయస్వామి ఆవరణలో మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యాయాదవ్, భజరంగదళ్ సికింద్రాబాద్ సంయోజక్ కొండ శ్రీకాంత్, విశ్వహిందూపరిషత్ రాష్ట్ర సహాయకార్యదర్శి తోట భాను, నాయకులు మహేందర్‌రెడ్డిలు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి శోభాయాత్రను ప్రారంభించారు. ఈసందర్భంగా యాత్రలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులను నిర్వహకులు చంద్రశేఖర్ శాలువాలతో సన్మానిం చారు. హనుమంతుని, శ్రీరాముని భారీ విగ్రహాలను పట్టణంలో ఊరేగించారు. బ్యాడ్‌మేళాలు, యువకుల నృత్యాలు, జైహనుమాన్, జైశ్రీరామ్ అనే నామస్మరణ మధ్య యాత్ర జరిగింది. శివారెడ్డిగూడ నుంచి ప్రారంభమైన యాత్ర జాతీయరహదారి మీదుగా అంబేద్కర్‌చౌరస్తా, బస్‌టెర్మినల్ తిరిగి అంబేద్కర్ చౌరస్తా ఎదులాబాద్ రోడ్డు మీదుగా ఈశ్వర గ్యాస్ ఎజెన్సీస్ వరకు కొనసాగింది. హనుమాన్ శోభాయాత్రలో మహిళలు పాల్గొని యాత్రకు హారతులతో స్వాగతం పలి కారు. ఈసందర్భంగా భక్తులకు పులిహోర ప్రసాదం, త్రాగునీటి వితరణ చేశారు. పట్టణంలో భారీ కాషాయపు జెండాలను ఏర్పాటు చేశారు. భజరంగదళ్ కార్యకర్తలు భారీ జెండాలను ఉత్సాహంగా ప్రదర్శించారు. ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొంతం రాంరెడ్డి, ఆర్‌బిఎస్ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, బిజెపి గిరిజనమోర్చ జాతీయ కార్యవర్గసభ్యులు నానావత్ బిక్కునాయక్, రాష్ట్ర నాయకులు కాలేరు రామోజీ, గుండ్ల అంజనేయులు, సీబీఎఫ్‌సీ సభ్యులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, ఆలయ కార్యదర్శి కొంతం నర్సింహ్మారెడ్డి, నాయకులు మెడబొయిన సంజీవ, పొత్కని మల్లికార్జున రాజు, బద్దం కృష్ణారెడ్డి, రొడ్డ యాదగిరి, కె.సుధాకర్, భజరంగదళ్‌సేవాసంస్థ ఉపాధ్యక్షులు దాసబోయిన శ్రావణ్‌కుమార్, గువ్వ ఉదయ్‌కిరణ్, తొల్పునూరి గణేశ్‌గౌడ్, కార్యదర్శి లవంగ శ్రీధర్, సహాయ కార్యదర్శులు కొడుపొల్ల నర్సింగ్‌రావు, కావటి మహేందర్‌యాదవ్, మదిరే వెంకటేశ్, ఎదుగని రమేశ్, ఆర్గనైజర్లు గుర్ర ంగాంధీ, ఎనగంటి సంతోష్, మంత్రి చరణ్, నిమ్మ సదానంద్, గాజుల క్రిష్ణయాదవ్, పిట్ల విజయ్, సార నరేశ్, ఎజ్జల కిరణ్, కుంబోజు శ్రీనివాస్, తోక శ్రీరాం, కాంటేకర్ నవీన్, శశిధర్, రాకేశ్, అరవింద్, గణేశ్, శివానంద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



స్థానికులతో కలిసి పనులను ప్రారంభిస్తున్న దేవర

మెహిదీపట్నం, మే 15, ప్రభాతవార్త : ప్రజాసమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయడం జరుగుతుందని బిజెపి నాంపల్లి నియోజకవర్గ యువ నాయకులు దేవర వంశీ అన్నారు. గుడిమల్కాపూర్ డివిజన్‌లోని పలు బస్తీలు, కాలనీలలో తిరుగుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకోవడమే కాకుండ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నానని తెలిపారు. సోమవారం జయనగర్ కాలనీలో రూ.6.50 లక్షల నిధులతో మంజూరైన డ్రైనేజీ పైప్‌లైన్ పనులను స్థానికులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రమంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి సహకారంతో గుడిమల్కాపూర్ డివిజన్ అభివృద్ధి కోసం కోట్లాది నిధులను తీసుకొచ్చి అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. బస్తీలు, కాలనీలలో ఎలాంటి సమస్యలున్నా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఆయన వెంట నాయకులు అనీల్, మహేష్, శ్యామ్, అశ్విన్, పటేల్. జాఫర్‌లు ఉన్నారు.

## పట్టుదలతో చదివి.. ఆదర్శంగా నిలవాలి : కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్



విద్యార్థులను అభినందిస్తున్న కార్పోరేటర్ వెంకటేష్‌గౌడ్

మూసాపేట, మే 15, ప్రభాతవార్త : పట్టుదల, ఏకాగ్రతతో చదివితే సాధించలేనిదేమి లేదని కార్పోరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ పేర్కొన్నారు. సోమవారం 124 డివిజన్ ఆల్విన్‌కాలనీ పరిధిలోని తులసి నగర్‌లో గల జీవన్ జ్యోతి హైస్కూల్‌లో ఈ సంవత్సరం పదో తరగతి పరీక్షల్లో 10జీపీఏ సాధించిన నలుగురు విద్యార్థులను కార్పోరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ స్వీటు తినిపించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యుత్తమ ఫలితాలు సాధించిన జీవనజ్యోతి స్కూల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులకు అభినందనలు తెలిపి భవిష్యత్తులో కూడా ఇలాగే అత్యుత్తమ ప్రతిభ కనబరిచి వారు కోరుకున్న రంగాలలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, మహిళా అధ్యక్షురాలు రాజ్యలక్ష్మీ , జీవన్‌జ్యోతి స్కూల్ ప్రిన్సిపల్ రాజశేఖర్, పోశెట్టిగౌడ్, విద్యార్థులు గణేష్, రత్నాకర్, రాకేష్, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక ఎన్నికలు బిజెపికి చెంపపెట్టు
### లోక్‌దళ్ విమర్శ

సైఫాబాద్, మే 15 ప్రభాతవార్త: కర్ణాటక రాష్ట్ర ఎన్నికల ఫలితాలు మతతత్వ పార్టీ అయిన బిజెపికి చెంపపెట్టువంటిదని భారత జాతీయ లోక్‌దళ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వర్‌రావు విమర్శించారు. బిజెపి మనోన్మాదంతో విభజన రాజకీయాలు చేయడం వల్లనే కర్ణాటక ఓటర్లు చిత్తుగా ఓడించారని ఆయన ఒక ప్రకటనలో హెచ్చరించారు. కర్ణాటక ప్రజల సామాజిక ఐక్యత, సామరస్యం, సంస్కృతి ముందు బిజెపి విభజన రాజకీ యాలు పని చేయలేదన్నారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, లౌకిక వాదాన్ని, ప్రజల హక్కులను కాపాడేందుకు దేశవ్యాప్తంగా 2024లో జరిగే లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిని చిత్తుగా ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు.

## మణికొండ మున్సిపల్ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన రమేష్



మణికొండ మున్సిపల్ కమీషనర్ ఫల్గుణ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన మేనేజర్ రమేష్

నార్సింగి, మే 15 ప్రభాతవార్త : మణికొండ మున్సిపల్ మేనేజర్‌గా బిఎన్‌కే.రమేష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆత్మకూరు మున్సిపల్ కమీషనర్‌గా పని చేసిన రమేష్‌ను అధికారులు మణికొండ మున్సిపల్ మేనేజర్‌గా బదిలీ చేశారు. సోమవారం ఆయన మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించి, కమీషనర్ ఫల్గుణ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ మణికొండ మున్సిపాలిటీని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు మావంతు శక్తివంచన లేకుండా కష్టపడుతామన్నారు. మున్సిపల్‌లో పని చేస్తున్న అధికారులు, సిబ్బంది అందరి సహకారం తీసుకొని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం ఆదేశించే అన్ని కార్యక్రమాలు మణికొండలో విజయవంతం చేసేందుకు పాలకవర్గ సభ్యుల సహాయం తీసుకుంటామని మేనేజర్ రమేష్ వివరించారు.

## బాక్స్ డ్రైన్ పనులను పరిశీలించిన కార్పొరేటర్



బాక్స్ డ్రైన్ వద్ద కార్పొరేటర్ సబిత అనీల్ కిషోర్

అల్వాల్, మే 15 ప్రభాతవార్త: నాణ్యతతో కూడిన అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని వెంకటాపురం కార్పొరేటర్ సబిత అనీల్ కిషోర్ అధికారులను కోరారు. సోమవారం డివిజన్ పరిధిలోని జోషినగర్‌లో 1.20 లక్షలు వ్యయంతో నిర్మాణంలో ఉన్న బాక్స్ డ్రైన్ పనులను కార్పొరేటర్ పరిశీలించారు. బాక్స్ డ్రైన్ ద్వారా వరద ముంపు సమస్య నుంచి కాలనీ వాసులు బయట పడతారని ఆమె తెలిపారు. సమస్యలు అన్నింటికి దశల వారీగా పరిష్కారం చూపుతామని సబిత అనీల్ కిషోర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఇ అరుణ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ వెంకటరావు, బిఆర్ఎస్ నేతలు అనీల్ కిషోర్, భాస్కర్, మన్నూ యాదవ్, జనార్ధన్, కిట్టు, సుదేష్, చంద్రశేఖర్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరంతరాయంగా అభివృద్ధి
### కార్పొరేటర్ జితేందర్‌నాథ్

అల్వాల్, మే 15 ప్రభాతవార్త: ప్రజావసరాలకు అనుగుణంగా నిరంతరాయంగా అభివృద్ధిని కొనసాగిస్తున్నామని మచ్చబొల్లారం కార్పొరేటర్ జితేందర్‌నాథ్ తెలిపారు. సోమవారం డివిజన్ పరిధిలోని హెచ్‌ఎంటి కాలనీలో 76లక్షలు వ్యయంతో ఏర్పాటు చేయనున్న సిసి, బిటి రోడ్డు పనులను కార్పొరేటర్ ప్రారంభించారు. కాలనీకి పూర్తి స్థాయిలో రోడ్ల సదుపాయం కలగనున్నదని జితేందర్‌నాథ్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ప్రత్యేక దృష్టి కారణంగా కాలనీలో ఇప్పటికే కోట్లాది రూపాయలుతో అభివృద్ధి పనులు పూర్తి చేశామని తెలిపారు. ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించడం తమ విధామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఇ మహేష్, ఎస్ఎస్ ప్రభాకర్, ఎఇ రవళి బిఆర్ఎస్ నేతలు సురేందర్ రెడ్డి, శ్రీశైలం,శ్రీనివాస్ గౌడ్, శ్రావణ్, పరమేష్, సులోచన పాల్గొన్నారు.

## ఘనంగా అభయాంజనేయ స్వామి వార్షికోత్సవం



శోభయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే భేతిసుభాష్ రెడ్డి

నాచారం, మే 15 ప్రభాతవార్త: చిలుకానగర్ గుట్ట పైన ఉన్న శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి ప్రథమ వార్షికోత్సవ వేడుకలు గత మూడు రోజులుగా ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆలయ ధర్మకర్త, జీఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ గుడి స్వర్ణ మధుసూదన్ రెడ్డి ఆద్వర్యంలో నిర్వహిస్తున్న వేడుకల్లో భాగంగా వివిధ ప్రత్యేక పూజలతో పాటు రాత్రి శోభయాత్ర ఘనంగా నిర్వహించారు. శోభయాత్రలో వందలాది మంది భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఉప్పల్ ఎమ్మెల్యే భేతిసుభాష్ రెడ్డి పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. వేడుకలు నిర్వహించేందుకు సహకరించిన భక్తులు, యూత్ సభ్యులకు, మహిళలకు ఆలయ ధర్మకర్త స్వర్ణ మధుసూధన్ రెడ్డి కృతజ్ఞతలు చెప్పారు.

## విద్యార్థులు కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు



కార్యక్రమంలో పాల్గొన్న సెట్విన్ ఎండి వేణు గోపాలరావు

చార్మినార్, మే 15 ప్రభాతవార్త : తల్లి దండ్రులు పడ్డ కష్టాన్ని వమ్ము చేయకుండా విద్యార్థులు జీవితంలో స్థిరపడి ముందుకు సాగాలని రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ సెట్విన్ మేనేజింగ్ డైరెక్టర్ కె.వేణు గోపాలరావు అన్నారు. వివిధ పరీక్షలలో ప్రతిభ కనపరిచిన సెట్విన్ ప్రధాన కారా ్యలయంలో పని చేస్తున్న ఉద్యోగుల పిల్లలను సోమవారం పాతబస్తీ పురానీహవేలీలోని సెట్విన్ కారా ్యలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివితే తప్పకుండ ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని తెలిపారు. సెట్విన్ ఎఓ ఓంప్రకాష్, మేనేజర్ ఎంఎ మోయిజ్,టీస్టెప్ మేనేజర్ జగన్నాథం,సెట్విన్ సూపరింటెండెంట్ పిబిఎస్ ప్రసాదరావు, పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో బిజెపి విఫలం

### తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కోట నీలిమ



పేదలకు చీరలు పంపిణీ చేస్తున్న నీలిమ,పవన్ ఖేరా తదితరులు

హైదరాబాద్, మే 15,ప్రభాతవార్త: దేశప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో బిజెపి పూర్తిగా విఫలమైందని, దేశ వ్యాప్తంగా బిజెపిని ప్రజలు తరిమికొట్టే రోజులు దగ్గరపడ్డాయని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కోట నీలిమ పేర్కొన్నారు. ఈమేరకు సోమవారం కాచిగూడలో ఏర్పాట్లు చేసిన పలుసేవా కార్యక్రమంలో భాగంగా పేద మహిళలను చీరలు అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యక్తులు,కుటుంబాలు, సంఘాల శ్రేయస్సును మెరుగుపరిచేం దుకు ప్రతి ఒక్కరూ సేవాకార్యక్రమాలల్లో పాల్గొనాలని కోరారు. బిజెపి" ద్వేష రాజకీయాలను "తిరస్కరించి ,"ప్రేమ శాంతి"ని ఎంచుకుని కాంగ్రెస్ పార్టీని కర్ణాటక ప్రజలు గెలిపించడం అభినందనీయం అన్నారు. బిజెపి నిరంకుశ విధానాలు, హక్కులు కాలరాయడం ప్రశ్నించే గొంతుకలని అణిచివేయడం,మతవిద్వేషాలను రెచ్చగొట్టడం, దేశానికి అంశాంతిలోకి నెట్టడం అన్నింటిని ప్రజలు గమనిస్తున్నారన్నారు. నిరుద్యోగం, పేదరిక నిర్మూలన , ద్రవ్యోల్బణం, మహిళా సాధికారత, ఉద్యోగ కల్పన ,జాతీయ భద్రత వంటి సమస్యలపై కాంగ్రెస్ నిరంతరం పోరాడుతుందని రాష్ట్రాల వారిగా బిజెపిని ప్రజలు ఓడిస్తున్నారని వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కూడా నిరంకుశ బిజెపిని ఓడించి ప్రజల పాలన తీసుకువస్తామన్నారు. తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం కోట గోడలు బీటలు వారుతున్నాయని ,బిఆర్ఎస్ ప్రభుత్వం తప్పిదాలను కాంగ్రెస్ పార్టీ ఎప్పటికప్పుడు ఎండగడుతూనే ఉందన్నారు. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని,తెలంగాణ ప్రజల ఆకాంక్షలను కూడా నెరవేర్చేది కాంగ్రెస్ పార్టీయే అని ముందుకు వెళ్తామని కోట నీలిమ అన్నారు. ఈకార్యక్రమంలో ఏఐసిసి అధికార ప్రతినిధి పవన్ ఖేరా పాల్గొన్నారు.

# దేశానికి గాడ్సేలు కాదు.. గాంధీలు కావాలి




ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మర్రి రాజశేఖర్‌రెడ్డి

కంటోన్మెంట్, మే 15 ప్రభాతవార్తః మన దేశానికి గాడ్సేలు కాదు గాంధీలు కావాలని బీఆర్ఎస్ మల్కాజ్‌గిరి ఇంచార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం తిరుమలగిరిలోని విజయలక్ష్మీ గార్డెన్‌లో ప్యారసాని భాగ్యశ్రీ శ్యామ్ కుమార్‌ల ఆధ్వర్యంలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనానికి వివిధ కార్పొరేషన్‌ల చైర్మన్‌లు గజ్జల నాగేష్, ఎర్రోళ్ల శ్రీనివాస్, మన్నే క్రిశాంక్‌లతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక పాలన చేస్తున్న కేంద్ర ప్రభుత్వంపై ఆయన విరుచుకుపడ్డారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం నిత్యవసర వస్తువుల ధరలు పెంచుతూ ప్రజలపై భారం మోపుతున్నారని, గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు రెండింతలు పెంచారని అన్నారు. బండి సంజయ్ ఈ మధ్యకాలంలో మాట్లాడుతూ మాకు మోడీఏ దేవుడని, మోడీ మీకే దేవుడు మాకు కాదని, మాకు మా నాయకుడు సీఎం కేసీఆర్ దేవుడని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం వందల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేదల పక్షపాతిగా పేరుతెచ్చుకున్నారని అన్నారు. వైద్య ఆరోగ్యశాఖ మౌళిక వసతుల కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ పేదల కో సం ప్రభుత్వం ఎన్నో ప్రభుత్వ ఆసుపత్రులను పెట్టి పేదలకు ఉచిత వైద్యం చేస్తూ మందులను కూడా ఇంస్తుందని చెప్పారు. ముఖ్యంగా కంటివెలుగు పథకాన్ని ప్రవేశపెట్టి అందరికి అద్దాలను పంపిణీ చేశామని చెప్పారు. గజ్జెల నాగేష్ మాట్లాడుతూ దేశంలో ఏ ప్రభుత్వం చేయని సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు జరుపుతోందని అన్నారు. దళితబంధు, కల్యాణలక్ష్మీ,శాది ముబారక్ లాంటి పథకాలను అమలు జరుపుతోందని తెలిపారు. ఈ కార్యాక్రమంలో బీఆర్ఎస్ నేతలు పాండు యాదవ్, లోక్‌నాథ్, నలిని కిరణ్, ముప్పిడి మధుకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ హారిక ఆనంద్, సత్యనారాయణ గౌడ్, పర్వేష్‌ఖాన్, యశ్వంత్‌కుమార్, రాజారెడ్డి, విజయ్, ఉమేష్, అనురాధ రెడ్డి, మీరమణి, సునీత, కాంచన, సువర్ణ, పద్మ, రజని, సురేష్, విశ్వనాథ్, శేఖర్, చిన్న పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనానికి గైర్హాజరైన లాస్య నందిత, బిఆర్ఎస్ నేతలు

కంటోన్మెంట్, మే 15 ప్రభాతవార్త: కంటోన్మెంట్ 7వ వార్డు బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం సోమవారం జయలక్ష్మి గార్డెన్‌లో నిర్వహించిన కార్య క్రమానికి దివంగత ఎమ్మెల్యే సాయన్న కూతుర్లు లా స్య నందిత, నివేదిత, మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, బిఆర్ఎస్ నేతలు ఎన్.శ్రీగణేష్, పెద్దాల నరి ్సంహ్మా, తేజ్‌పాల్, నాగినేని సరితలు సమావేశానికి గైర్హాజరైయ్యారు. ఈ సమావేశంలో కంటోన్మెంట్‌లో చర్చినీయాంశంగా మారింది.

## అడ్డగుట్ట అభివృద్ధికి నిరంతరం కృషి : లింగాని ప్రసన్న



అడ్డగుట్టలో మెట్లదారి పనులను ప్రారంభిస్తున్న కార్పోరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్ తదితరులు

అడ్డగుట్ట, మే 15 ప్రభాతవార్త: గ్రేటర్‌లో అడ్డగుట్టను ఆదర్శ డివిజన్‌గా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని కార్పోరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాసస్ తెలిపారు. సోమవారం అడ్డగుట్టలో ఎత్తైన ప్రాంతాలకు వెళ్లేందుకు ఏర్పాటు చేసిన మెట్ల దారి పనులను ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్‌ఎంసి ఇంజనీర్లు పద్మల, వేణు,గ్రంథాలయ డైరెక్టర్ లింగాని శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు వసంత, నర్సింగ్, మహ్మద్, గౌస్, అయోధ్య, గోపి తదితరులు పాల్గొన్నారు.

## అస్తవ్యస్థంగా ఉన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి : శశిధర్ రెడ్డి

కంటోన్మెంట్, మే 15 ప్రభాతవార్త: సికింద్రాబాద్ మోండా మార్కెట్ రామ్ గోపాల్‌పేట్ డివిజన్లలోని వివిధ ప్రాంతాల్లో సివరేజ్ లైన్లు అస్తవ్యస్థంగా ఉన్నాయని, వాటి పరిష్కారానికి శాశ్వత మరమ్మత్తులు చేపట్టాలని కోరుతూ సోమవారం మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక,రామ్‌గోపాల్ పేట్ డివిజన్ కార్పోరేటర్ చీర సుచిత్రలు సోమవారం జలమండలి డైరెక్టర్ క్రిష్ణను కలిసి వినతిపత్రం అందజేశారు. డ్రైనేజీ సమసస్యతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు.

## ట్రాన్స్‌జెండర్లకు రాజకీయ హక్కులు కల్పించాలి


హైదరాబాద్, మే 15,ప్రభావార్త: ట్రాన్స్‌జెండర్స్, గే, లెస్బియన్ ,బైసెక్సువల్‌లకు పౌర, ఆర్థిక రాజకీయ హక్కులు కల్పించాలని క్వీయర్‌బంధు తల్లిదండ్రుల సంఘం విజ్ఞప్తి చేసింది. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం అధ్యక్ష,కార్యదర్శులు మాల, సునీత మాట్లాడుతూ సమాజంలో సమలైంగికత , ట్రాన్స్ ధోరణులు లేవని,ఇదంతా పాశ్చాత్య సంస్కృతి అని సదరు వ్యక్తులను వ్యతిరేకిస్తూ వారిని చిన్న చూపు చూస్తున్నారన్నారు. 2014లో నల్సా తీర్పు,2018లో 377 చట్టం నుంచి సమలైంగికతను తీసేస్తూ వచ్చిన తీర్పు ,ఆతర్వాత 2019లో ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల పరిరక్షణ చట్టం ద్వారా వారికి కొంత ఉపశమనం లభించిందన్నారు. అయితే అది పూర్తిస్థాయిలో కావాలన్నారు. రాజ్యాంగం కల్పించిన అన్ని హక్కులు వారికి కల్పించేలా న్యాయస్థానాలు కృషి చేయాలన్నారు. ఈసమావేశంలో సంఘం ప్రతినిధులు దీప్తి,అపర్ణ, వైజయంతి పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి మంత్రి తలసానికి క్షమాపణ చెప్పాలి
### యాదవ సేవా సంఘం

హైదరాబాద్, మే 15,ప్రభాతవార్త: మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌పై టిపిసిసి ఛీఫ్ రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖన్యలకు నిరసనగా తెలంగాణ శ్రీకృష్ణ భారతీయ యాదవ సేవా సంఘం ఆందోళనకు దిగింది. బేషరతుగా క్షమాపణ చెప్పాలడి డిమాండ్ చేస్తూ సోమవారం ఖైరతాబాద్ చౌరస్తాలోని రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. మంత్రి తలసానిని ఉద్దేశిస్తూ పెండ పిసుక్కొనే వాడని రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు యావత్ యాదవ జాతిని కించపరిచే విధంగా ఉన్నాయని అన్నారు. ఆనాధిగా అణగారిన వర్గాలపై అగ్రకులాల వ్యక్తులు అవహేళన చేసే విధంగా మాట్లాడుతున్నారని ..వారివైఖరి మార్చుకోవాలని హితువు పలికారు. ఇప్పటికైనా రేవంత్‌రెడ్డి క్షమాపణ చప్పకపోతే ఆయన్ను ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు.

# గండిపేటలో కోలాహలంగా సాగిన చీఫ్ మినిస్టర్ కప్ ఆట పోటీలు

### విజేతలకు బహుమతులు అందించిన ప్రజా ప్రతినిధులు, అధికారులు.. సత్తా చాటిన క్రీడాకారులు



గండిపేట మండల స్థాయి చీఫ్ మినిస్టర్ కప్-2023 విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు

నార్సింగి, మే 15 ప్రభాతవార్త : గండిపేట మండల స్థాయి చీఫ్ మినిస్టర్ కప్-2024 టోర్నమెంట్ సోమవారం గంధంగూడలో కోలాహలంగా సాగింది. క్రీడాకారులంతా తమ శక్తిని ప్రదర్శించి సత్తా చాటుకున్నారు. విజేతలుగా నిలిచిన వారికి బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్, కమీషనర్ వేణుగోపాల్‌రెడ్డిలు నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ రేఖ యాదగిరి, కమీషనర్ సత్యాబాబు, తహసీల్దార్ రాజశేఖర్‌లు విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటల పోటీల వలన గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించే గుణం అలవడుతుందన్నారు. నిత్యం ఆటలు ఆడడం వలన సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. టోర్నమెంట్ల వల్లనే క్రీడాకారుల సత్తా వెలుగు చూస్తుందని తెలిపారు. ఇక్కడ విజేతలుగా నిలిచిన వారికి జిల్లా టోర్నమెంట్‌లో పాల్గొనే అవకాశం కల్పిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ రాంరెడ్డి, జీపిం రవీందర్‌రెడ్డి, మేనేజర్ వేణుగోపాల్, కార్పోరేటర్ తలారి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**విజేతలు..** మహిళల ఖోఖో పోటీలలో నార్సింగి మున్సిపల్‌కు ప్రథమ, బండ్లగూడ కార్పోరేషన్‌కు ద్వితీయ బహుమతులు మహిళల కబడ్డీలో నార్సింగికి మొదటి, బండ్లగూడకు రెండవ బహుమతి, మహిళల 100.మీటర్ల పరుగు పందెంలో బండ్లగూడకు చెందిన జి.శివాని ప్రథమ, పి.శివానిలు ద్వితీయ బహుమతులు సాధించారు. పురుషుల ఖోఖో పోటీలలో నార్సింగి ప్రథమ, మణికొండ ద్వితీయ స్థానాలలో పురుషుల కబడ్డీలో నార్సింగి మొదటి, మణికొండ రెండో బహుమతి, పురుషుల వాలీబాల్ పోటీలలో బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ ప్రథమ, మణికొండ ద్వితీయ స్థానాలలో నిలిచారు. పురుషుల 100.మీటర్ల రన్నింగ్ పోటీల్లో మణికొండకు చెందిన జిషాన్‌ఖాన్ ప్రథమ, చంద్రశేఖర్ ద్వితీయ బహుమతులు సాధించారు. వీజేతలందరిని ముఖ్య అతిథులు అభినందించారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

**-మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి మహేందర్**



తాండూర్ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి చేతుల మీదగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందుకుంటున్న కోట్‌పల్లి వాసులు

**కోట్‌పల్లి, మే 14 ప్రభాతవార్త :**
సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరంలాంటిదని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి మహేందర్ అన్నారు. సోమవారం నాడు తాండూర్ శాసనసభ్యులు పైలట్ రోహిత్ రెడ్డి గారి చేతుల మీదుగా కోట్‌పల్లి మండలానికి చెందిన సంజుకుమార్ కు రూ,24000,మరియు లింగంపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్‌లకు రూ,100000,రూపాయల చెక్కులు తాండూర్ క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేయడం జరిగిందన్నారు.ఈసందర్బంగా అయన మాట్లాడుతూ. పేద ప్రజలు అనారోగ్యం కారణంగా ప్రైవేటు ఆసుపత్రుల్లో ఖర్చు చేసిన డబ్బులు తిరిగి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఇచ్చి వారికి ఆర్థికంగా చేయూత ఇవ్వడం జరుగుతుందన్నారు, తెలంగాణ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని పేదల కోసం మన ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన ఘనత ఒక కేసీఆర్‌కే దక్కుతుందన్నారు, ఈ కార్యక్రమంలో కోట్‌పల్లి బిఆర్ఎస్ అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా, లింగంపల్లి బిఆర్ఎస్ అధ్యక్షులు అనంతరెడ్డి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు మల్లారెడ్డి ట్రస్టు సాయం



మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం అందజేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

**ఘట్‌కేసర్, మే 15, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన ఇద్దరి కుటుంబాలకు మంత్రి మల్లారెడ్డి ఆర్థికసాయం చేశారు. చౌదరిగూడకు చెందిన దోటి నరసమ్మ, వెంకటాద్రిటౌన్‌షిప్‌పేజ్-1కు చెందిన అప్పారావులు మృతిచెందగా మల్లారెడ్డి సేవా ట్రస్టు ద్వారా వారి కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు. ఒక్కో కుటుంబానికి రూ.5,000లు చొప్పున పదివేల రుపాయలను ఇరువురి కుటుంబాలను పరామర్శించి అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి నిరుడి రామారావు, ఉపసర్పంచ్ కుర్ర మహేందర్‌గౌడ్, మాజీ సర్పంచ్ బైరు రాములుగౌడ్, గ్రామబీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు చింతపంటి లింగం యాదవ్, నాయకులు జగన్మోహన్‌రెడ్డి, మల్లారెడ్డి ట్రస్టు ప్రతినిధి వేణుగోవిందుడు పాల్గొన్నారు.

## బీరప్ప స్వామి కళ్యాణ మహోత్సవంలో శేఖర్‌గౌడ్



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న శేఖర్‌గౌడ్

**యాచారం, మే 15 ప్రభాతవార్త**
యాచారం మండల పరిధిలోని గునగల్ గ్రామంలో సోమవారం జరిగిన శ్రీ బీరప్ప స్వామి కళ్యాణ మహోత్సవంలో బడుగు బలహీనవర్గాల నాయకులు ఈసీ శేఖర్‌గౌడ్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో సుబిక్షంగా ఉండాలన్నారు. దేవాలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానన్నారు. ఈ సందర్బంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో వైస్ ఎంపిపి శ్రీనివాస్‌రెడ్డి,మాజీ వైస్‌ఎంపిపి రామ కృష్ణ యాదవ్,మాజీ డైరెక్టర్ లక్ష్మణ్,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుడికి పరామర్శ

**ఆమనగల్లు, మే15, ప్రభాతవార్త:**
తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమకారుడు వస్పుల జంగయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్, కల్వకుర్తి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఠాకూర్ బాలాజీసింగ్ సోమవారం జంగయ్యను ఆమనగల్లు పట్టణంలోని ఆయన నివాసంలో పరామర్శించారు. బాధితున్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆయన ఆరోగ్య పరిస్థితి, అందుతున్న వైద్యం గురించి అడిగి తెలుసుకున్నారు. జంగయ్య త్వరగా కోలుకోవాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పూసలి భాస్కర్ తదితరులు ఉన్నారు.

# రైతు ఆర్థికంగా ఎదిగితేనే దేశం అభివృద్ధి : ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

**షాద్‌నగర్, మే 15, (ప్రభాతవార్త) :**
అరుగాలం శ్రమించిన రైతు ఆర్థికంగా ఎదిగినప్పుడే రాష్ట్రమైన దేశమైన అభివృద్ధి చెందుతుందని, అందుకే ప్రతి రైతుకు బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా నిలవాలన్న లక్ష్యంతోనే ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. సోమవారం పీఏసీఎస్ షాద్‌నగర్ శాఖ ఆధ్వర్యంలో షాద్‌నగర్‌లో ఏర్పాటు చేసిన ప్రభుత్వ ధాన్యం కొనుగో లు కేంద్రాలను ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ... రైతులు పండించిన పంటలను మధ్య వర్తుల ప్రమేయంతో కనీస మద్దతు ధర లేకుండా అమ్ముకోవడంతో చాలా నష్టపో తున్నారని అలా జరగకుండా ప్రభుత్వమే కనీస మద్దతు ధర నిర్ణయించి కొనుగోలు చేసేలా ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని అన్నారు. గ్రామీణ స్థాయిలో అధి. కారులు పర్యాటించి రైతులు నష్టపోకుండా వారికి సరియైన అవగాహన కల్పించాలని ఆయన అధికారులకు సూచించారు. రైతు ఆర్థికంగా ఎదిగితేనే రాష్ట్రమైనా, దేశమైనా బాగుంటుందని అన్నారు. ప్రతి రైతు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని ఆయన రైతు లకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహకార కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ సంస్థ చైర్మన్ రాజావరప్రసాద్, సింగిల్ విండో ఛైర్మన్ బక్కన్నయాదవ్, మున్సిపల్ ఛైర్మన్ నరేందర్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ నారాయణరెడ్డి, రవీందర్‌రెడ్డి, వ్యవసాయ శాఖ ఏడీ రాజారత్నం, వ్యవసాయ అధికారులు, బీఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు ఉన్నారు.

# నూతన సిసి రోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

**ధారుర్ మే15 ,ప్రభాతవార్త :**
గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు,ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్నారు.ధారుర్ మండలంలోని అంతారం ,మోమిన్ కలాన్,మోమిన్ ఖుర్ద్,రాజాపూర్,నాగారం పిసిఎం తండా,గురు దొడ్ల ,దోర్నార్,దోర్నాల తండా,అంపల్లి ,కుమ్మరిపల్లి,మైలారం,తరిగోపుల,నాసంపల్లి గ్రామాల్లో 2.53 కోట్లతో నిధులతో నూతన వేసిన సిసి రోడ్లను సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ....తెలంగాణలో సిఎం కెసిఆర్ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి అభివృద్ధికి పెద్దపీట వేశారన్నారు.గత ప్రభుత్వాలు చేయని ఎన్నో పనులు ఇప్పుడు చేపడుతున్నామని చేయడం కంటే అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.సిఎం కెసిఆర్ మంత్రి కెటిఆర్ సూచనల మేరకు అభివృద్ధి,సంక్షేమ కోసం నిరంతరం ప్రజలతోనే ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో ధారుర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాజు నాయక్,మాజీ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి రాజు గుప్తా,రైతుబంధు అధ్యక్షుడు వెంకటయ్య,మండల యూత్ అధ్యక్షుడు ,జైపాల్ రెడ్డి,పార్టీ నాయకులు ,కార్యకర్తలు,సర్పంచ్‌లు,ఎంపిటిసిలు పాల్గొన్నారు.

**బిఆర్ఎస్‌లో చేరిన బిజెపి,కాంగ్రెస్ కార్యకర్తలు**

ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ సమక్షంలో సోమవారం దారూర్ మండల పరిధిలోని అంతారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పట్లోళ్ల నవాజ్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరారు.మోమిన్ కర్ధు గ్రామానికి చెందిన ధారూర్ మండల బిజెపి ప్రధాన కార్యదర్శి సిహెచ్ అక్షయ్,యువ నాయకులు ,ఆనంద్,నవీన్‌లు,బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిదులు,నాయకులు,కార్యకర్తలు,పాల్గొన్నారు.



మోమిన్ కలన్ గ్రామంలో సిసి రోడ్లు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆనంద్

# స్వరాష్ట్రంలో పోలీసు వ్యవస్థ పటిష్టంగా తయారైంది

**-జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి**



బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి



బైక్ ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్ నారాయణరెడ్డి, జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

**వికారాబాద్, మే 15, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక పోలీసు వ్యవస్థ ఎంతో పటిష్టంగా తయారైందని, సామాజిక సమస్యల ు పరిష్కరించుకుంటూ ముందుకు సాగుతుందని, ఇందులో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణ పై అవగాహన కార్యక్రమాలు చేపట్టి ప్రమాదాలు జరగకుండా నివారించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని సత్య భారతి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన రోడ్ సేఫ్టీ, హెల్మెట్ వాడకంపై అవగాహన కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ కోటిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సురక్షితంగా ఉండాలంటే తప్పనిసరిగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, అతివేగం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున యువత వేగాన్ని నియంత్రించుకోవాలని సూచించారు. వేగం కంటే ముందు మనపై ఆధారపడ్డ కుటుంబ సభ్యుల ు గుర్తు చేసుకోవాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున ట్రాఫిక్ నిబంధనల ు పాటిస్తూ పోలీసులకు సహకరించి వాహనదారుల ప్రాణాల ు కాపాడుకోవాలని అన్నారు. వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటిస్తే 90 శాతం సురక్షితంగా ఉండగలుగుతామని అన్నారు. జిల్లా ఎస్పీ కోటిరెడ్డి మాట్లాడుతూ, మానవ తప్పిదాల వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతాయని అన్నారు. ఎక్కువ ప్రమాదాలు సాయంత్రం 6 గంటల ండి 9 గంటల సమయంలో జరుగుతాయని, దీనికి ముఖ్య కారణం డ్రంక్ అండ్ డ్రైవ్ అని అన్నారు. జిల్లాలో ప్రమాదాలు జరగకుండా గట్టి చర్యలు చేపట్టి నియంత్రించడం జరుగుతుందన్నారు. 64 శాతం ప్రమాదాలు ఎక్కువగా టూ వీలర్స్ నడిపే వారివే ఉంటున్నందున, ఇప్పటి నుంచి ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించి సురక్షితంగా ఉండాలన్నారు. పోలీసులు తనిఖీ చేసేటప్పుడు వారికి సహకరించాలని సూచించారు. జిల్లాలో 70 శాతం మంది టూ వీలర్లు హెల్మెట్ ఉన్నప్పటికిని వినియోగించుకోవడంలేదని తెలిపారు. జిల్లాలో 31 బ్లాక్ పాయింట్స్ గుర్తించడం జరిగిందని, ప్రమాదాలు జరగకుండా ఇప్పటివరకు 176 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి జాగృతం చేయడం జరుగుతుందన్నారు. ప్రమాదాలలో 20 నుండి 40 సంవత్సరాల యువకులేనని, దీనికి ముఖ్య కారణం డ్రంక్ అండ్ డ్రైవ్ అని అన్నారు. ప్రమాదాలు తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా జిల్లా ఎస్పీ కార్యాలయం ండి స త్య భారతి ఫంక్షన్ హాల్ వరకు పోలీసులు నిర్వహించిన బైక్ ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్, పోలీస్ కళాబృందలచే ప్రమాదాల నివారణ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మేఘన, ఆర్ అండ్ బి డిఈ శ్రీధర్ రెడ్డి, వికారాబాద్ డిఎస్పి సత్యనారాయణ, పోలీసు సిబ్బంది, మెడికల్ కళాశాల వైద్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# లా గ్రాడ్యుయెట్ల నుండి దరఖాస్తులు స్వీకరణ

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
2023-24 సంవత్సరం అడ్మినిస్ట్రేటివ్ ఆఫ్ జస్టిస్ శిక్షణ పొందుటకు వికారాబాద్ జిల్లాకు చెందిన బిసి కులముకు చెందిన లా గ్రాడ్యుయెట్ల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్బంగ ఆయన మాట్లాడుతూ....ఏ ఫ్యాకల్టీలో అయిన డిగ్రీ హోల్డర్ మరియు గుర్తింపు పొందిన విద్యాసంస్థల నుండి లా కోర్స్ లా డిగ్రీ పొంది ఉండాలని జూలై 2022 నాటికి 23 సంవత్సరాలు నిండి 35 సంవత్సరాల లోబడి ఉండవలేను అభ్యర్థి తల్లిదండ్రులు సంరక్షకుని ఆదాయం గ్రామీణ ప్రాంతము వారికి రూ.లక్ష 50 వేలు ,పట్టణ ప్రాంతం వారికి రూ.2లక్షలు కు మించరాదని అభ్యర్థి గతంలో ఇటివంటి సౌకర్యము వినియోగించుకొని ఉండరాదని పేర్కొన్నారు.బార్ కౌన్సిల్‌లో పేరు నమోదు చేసుకొని ఉండాలి. ఎంపిక అభ్యర్థులు 3 సంవత్సరాలు అడ్మినిస్ట్రేటివ్ ఆఫ్ జస్టిస్ శిక్షణ పొందాలి ఈమూడు సంవత్సరాలకు ఆర్థిక సహాయం కల్పించనున్నట్లు తెలిపారు.శిక్షణ పొందు కాలంలో నెలకు రూ.1000ల చొప్పున స్టైఫండ్ చెల్లించబడును,అడ్వకేట్‌గా ఎన్రోల్మెంట్ ఫీజ్ రూ.585 చెల్లింబడును,లా పుస్తకములు ఫర్నిచర్ కొనుగోలుకు రూ.3వేలు చెల్లిస్తారని ఎంపిక చేయబడు అభ్యర్థుల సంఖ్య మొత్తం 4 ఎంపిక చేయబడిన అభ్యర్థులు శిక్షణ కొరకు జిల్లా న్యాయ స్థానంలో ని ప్రభుత్వ న్యాయవాది పబ్లిక్ ప్రాసిక్యూటర్,అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యుటర్‌కు అనుబంధం చేయబడును అని పేర్కొన్నారు.అభ్యర్థులు నిర్ణిత ప్రోఫార్మా దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలియజేశారు.ఈ దరఖాస్తులు జిల్లా బిసి అభివృద్ధి అధికారి వికారాబాద్ జిల్లా కార్యాలయం సెకండ్ ఫ్లోర్ రూమ్ ఎస్7లో అనెల 16 నుండి పొందవచ్చును పూర్తి చేసిన దరఖాస్తులతో పాటు అభ్యర్థి పాస్ పోర్ట్ ఫోటో,ఆధార్ కార్డు జిరాక్స్ స్థానిక కుల,ఆదయ ధృవీకరణ పత్రములు ఈనెల 30లోగా జిల్లా బిసి అభివృద్ధి అధికారి,కార్యాలయం వికారాబాద్ సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయం వికారాబాద్ 2వ అంతస్తు రూమ్ నెంబర్ ఎస్7లో అందజేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## నూతన గ్రామపంచాయతీ నిర్మాణానికి శంకుస్థాపన

**- రూ.20లక్షల ఎన్ఆర్జిఎస్ నిధులతో భవన నిర్మాణం ప్రారంభం**



గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**శంషాబాద్ మే15,ప్రభాతవార్త :** పెద్దతుప్పర గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామపంచాయతీ భవనానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సోమవారం శంకుస్థాపన చేశారు.స్థానిక సర్పంచ్ చిటికెల వెంకటయ్య ఆద్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ప్రకాష్ గౌడ్‌తో పాటు ఎంపిపి జయమ్మ శ్రీనివాస్ ,జడ్పిటిసి తన్విరాజు ముదిరాజ్ ,వైస్ ఎంపిపి నీలం మోహన్ నాయక్ హాజరైయ్యారు. ప్రతి గ్రామంలో ప్రజల అవసరాలు తీర్చడానికి గ్రామపంచాయతీ కార్యాలయాల అవసరం ఎంతో ఉంటుందని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.ప్రజలకు ఇచ్చిన అవసరం వచ్చిన ముందుగా గుర్తుకు వచ్చేది గ్రామపంచాయతీ కార్యాలయం అక్కడ ఉండే సర్పంచ్ ,పంచాయతీ సభ్యులు కార్యదర్శికి కావలసిన కనీస వసతులతో కార్యాలయాన్ని నిర్మించాలని సూచించారు.సర్పంచ్ చిటికెల వెంకటయ్య మాట్లాడుతూ...ఎన్ఆర్ఐజి నిధుల ద్వారా నూతన పంచాయతీ కార్యాలయం నిర్మించడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని తెలిపారు.పంచాయతీ సమావేశాలు గ్రామసభలు ఇతర కార్యక్రమాలను నిర్వహించడానికి అనువైన సౌకర్యాలతో నూతన భవనాన్ని రూపొందిస్తామని తెలిపారు.కార్యక్రమంలో అధికారులు ఉప సర్పంచ్ వెంకటయ్య,గ్రామపంచాయతీ సభ్యులు,గ్రామస్తులు,పాల్గొన్నారు.

## అధికారులు, కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన కౌన్సిలర్ ప్రభాకర్‌గౌడ్**



జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న కౌన్సిలర్

**తాండూరు, మే 15, ప్రభాతవార్త :**
వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌లో షెడ్లను కూల్చేసి స్క్రాప్‌ను అమ్ముకున్న మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ డిఈ, కాంట్రాక్టర్‌లపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కౌన్సిలర్ ప్రభాకర్‌గౌడ్ సోమవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి ఫిర్యాదు చేశారు. పట్టణంలోని రైతు బజార్‌లో రూ.7.50కోట్లతో నూతనంగా ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను నిర్మిస్తున్నారు. ఈ నిర్మాణ పనులను మార్కెట్ కమిటీ చేపట్టాల్సి ఉండగా ఆ పనులను మున్సిపాల్టీకి అప్పగించారు. మున్సిపల్ పర్యవేక్షణలో పబ్లిక్ హెల్త్ శాఖ ఆధ్వర్యంలో టెండర్లను పూర్తి చేశారు. నిర్మాణంలో భాగంగా కాంట్రాక్టర్ నిర్మాణ స్థలంలో ఉన్న గోదాంలను కూల్చివేశారు. అయితే, గోదాంలకు సంబంధించి పైకప్పు రేకులను, ఇనుప రాడ్లను, ఇనుప చువ్వలను ఎలాంటి టెండర్ నోటీసు లేకుండా అధికారులు, కాంట్రాక్టర్ ఇద్దరు కుమ్మక్కై వ్యర్థాలను విక్రయించారని, వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్ ప్రభాకర్‌గౌడ్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**-యాలాల పిఎసిఎస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి**



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పిఎసిఎస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి

**యాలాల మే 15,ప్రభాతవార్త :**
రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని యాలాల పిఎసిఎస్ చైర్మన్ గుర్రాల సురేందర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం యాలాల మండలంలోని సంగెంఖుర్దు గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ సురేందర్‌రెడ్డి చేతుల మీదుగా ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగ ఏర్పాటు చేసిన సమావేశంలో సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన వరిని మద్దతు ధరతో కొనుగోలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ సర్కార్ అని అన్నారు.కొనుగోలు కేంద్రాల్లో చివరి గింజ వరకూ రైతుల నుంచి కొనడం జరుగుతోందన్నారు.రైతులు ప్రయివేటుగా ధాన్యాన్ని అమ్ముకోకుండా కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీలత అనంతయ్యముదిరాజ్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అనంతయ్య ముదిరాజ్,పిఎసిఎస్ ఇంచార్జి సిఇఒ వేణు,సిబ్బంది మల్లేశం,వెంకట్,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వేసవి శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం - డిఎస్పీ శేఖర్‌గౌడ్

**తాండూరు, మే 15, ప్రభాతవార్త :**
విద్యార్థుల కోసం ఉచిత వేసవి శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని తాండూరు డిఎస్పీ శేఖర్‌గౌడ్ అన్నారు. వేసవి శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ది అహ్లే సున్నత్ వాల్ జమాత్ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆద్వర్యంలో తాండూరు పట్టణంలోని గొల్లచెరువులోని అప్పర్ ప్రైమరీ ఉర్దూమీడియం పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉచిత వేసవి విద్యా శిబిరాన్ని డిఎస్పీ శేఖర్‌గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ.. విద్యార్థుల కోసం ఉచిత వేసవి శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరోవైపు నిర్వాహకులు మాట్లాడుతూ.. ప్రతి రోజు ఉదయం 8-30గంటల నుండి మధ్యాహ్నం 12-30 గంటల వరకు ఉచిత బోధన నిర్వహించడం జరుగుతందని తెలిపారు. విద్యార్థులకు ఉర్దూ, ఇంగ్లీష్, గణితం, సైన్స్ బోధించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు అజ్మీర్ ఖాన్, జాహెద్ ఫజల్, ఎండి ఖుద్దూస్, ఎండి ముజీబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



డిఎస్పీని సన్మానిస్తున్న ప్రతినిధులు



యాలాలలో ఆటల పోటీలను ప్రారంభిస్తున్న ఎంపిపి బాలేశ్వర్‌గుప్తా



వాలిబాల్ ఆడుతున్న క్రీడాకారులు



ఆటల పోటీలలో ఎంపిపి అనుసూయ,జడ్పిటిసి నాగిరెడ్డి



క్రీడా పోటీల ప్రారంభిస్తున్న మున్సిపల్ వైస్‌చెర్మేన్

# క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రీడలు

**యాలాల మండలంలో...**

**యాలాల మే 15,ప్రభాతవార్త :** సోమవారం యాలాల మండల పరిసత్ అధ్యక్షులు తాళ్లపల్లి బాలేశ్వర్‌గుప్తా సిఎం కప్ ఆటల పోటీలను ప్రారంభించారు.సోమవారం నుంచి బుధవారం వరకు కొనసాగే ఈ పోటీల్లో వాలీబాల్, కబడ్డీ, ఖోఖో,అథ్లెటిక్,పట్‌బాల్ పోటీలు నిర్వహించనున్నారు. సోమవారం యాలాల మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో వాలీబాల్ పోటీలు జరిగాయి.హాజరైన ఎంపిపి క్రీడలను ప్రారంభించారు.క్రీడలతో గ్రామీణ ప్రాంతాల్లోని యువకుల్లో,విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెళికితీసేందుకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.మూడు రోజుల పాటు జరిగే ఈ ఆటల పోటీల్లో యువకులు, విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంఇఒ సుధాకర్‌రెడ్డి, ఎంపిడిఒ పుష్పలత,కో అప్షన్ సంఘం జిల్లా అధ్యక్షులు అక్బర్ బాబా,పిఇటీలు విద్యార్థులు,యువకులు పాల్గొన్నారు.

**పెద్దేముల్ మండలంలో..**

**పెద్దేముల్, మే 15, ప్రభాతవార్త:** క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధారుడ్యాన్ని కలిగిస్తాయని వైస్ యంపిపి మధులతశ్రీనివాస్ అన్నారు.సోమవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో సీఎం కప్ క్రీడా పోటిలను వైస్ యంపిపి మధులత ప్రారంభించారు.ఈ సందర్భంగా మధులత మాట్లాడుతూ క్రీడాకారులలో దాగియున్న నైపుణ్యాన్ని వెలికితీసేందుకు క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు. అంతేగాకుండా క్రీడలు స్నేహసంబంధాలను బలపరుస్తాయని అన్నారు. యంపిడిఓ లక్ష్మప్ప మాట్లాడుతూ సిఎం కప్ క్రీడా పోటీలకు 20 జట్లు ధరఖాస్తులు చేసుకున్నారని అన్నారు. మంగళవారం ఫైనల్ పోటిలు నిర్వహించి బుదవారం బహుమతులు ప్రధానం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాదికారి వెంకటయ్యగౌడ్, పీఈటీలు పాల్గొన్నారు

**దోమ మండలంలో..**

**దోమ.మే 15 ప్రభాతవార్త :** ఆటల పోటీలలో పాల్గొని ముఖ్యమంత్రి కప్ గెలుచుకోవాలని దోమ మండల పరిషత్ అద్యక్షురాలు అనుసూయ,జడ్‌పిటిసి నాగిరెడ్డి అన్నారు .సోమవారం నాడు దోమ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో సిఎం కప్ ఆటపోటీలను ప్రారంబించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంచుతాయని అన్నారు.ఈ కార్యక్రమములో యంపిడివో జయరాం, మండల సర్పంచుల సంఘం అద్యక్షులు రాజిరెడ్డి,వైస్‌యంపిపి మల్లేశం,మండల రైతుసమన్వయ అద్యక్షులు బి.లక్ష్మయ్య,దోమ యంపిటిసి అనిత యాదయ్య,జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ బంగ్ల యాదయ్య, యంయివో హరిశ్చందర్,పాఠశాల చైర్మెన్ జ్యోతిప్రదానోపాద్యాయులు,వ్యాయామఉపాద్యాయులు,పాల్గొన్నారు.

**కొడంగల్ మండలంలో..**

**కొడంగల్,మే 15ప్రభాతవార్త :** క్రీడాకారుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తున్నదని మున్సిపల్ వైస్‌చెర్మేన్ ఉషారాజేందర్ అన్నారు.కొడంగల్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో మంగళవారం నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్న సీఎం కప్ 2023 క్రీడ పోటీలను మున్సిపల్‌వైస్ చెర్మేన్ ఉషారాజేందర్ జెంఢా ఊపి ప్రారంబించారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ మండల స్థాయి క్రీడల్లో క్రీడాకారులు పాల్గొని జిల్లా,రాష్ట్ర స్థాయిల్లో రాణించాలని అన్నారు.పోటీల్లో కబాడీ,వాలీబాల్,కోకో,ఫుట్‌బాల్,అర్లెటిక్స్ పోటీలు నిర్వహింస్తున్నట్లు ఎంపీడీఓ పాండు తెలిపారు.క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు.అనంతరం ఎంపీడీఓ పాండు,ఎంఈఓ రాంరెడ్డి,మున్సిపల్ కమీషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డిలతో కలిసి క్రీడలను ప్రారంబించారు.ఈ సందర్బంగా మొదటిరోజు మంగళవారం ఉత్సహభరితంగా నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో హస్నాబాద్,కొడంగల్ జట్లు తలపడ్డాయి.కార్య క్రమంలో మిఠాయిరాజేందర్ పాల్గొన్నారు.